తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
పేజీలు : 08
శుక్రవారం
08 ఆగస్ట్ 2025

# కోటేశ్వర్ చూపు సజీవం

- గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు
- విషాదంలో కూడా నేత్రదానం చేసిన కుటుంబం
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ఫైవ్ ఇంక్లైన్ ఏరియాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చేతాల కోటేశ్వర్లు(53) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య ప్రతిభ, కుమారుడు రామ్ విఘ్నేష్ ఉన్నారు. బుధవారం సాయంత్రం జ్వరం, అలసటగా ఉందని ఇంట్లో పడుకున్న కోటేశ్వర్లు రాత్రి 7గంటలు దాటినా నిద్రలేవకపోవడంతో, భార్య కోటేశ్వర్లును నిద్రలేపడానికి ప్రయత్నించగా ఎలాంటి స్పందన లేదు. ఎంత పిలిచినా పలుకకపోవడంతో, హుటాహుటిన హాస్పిటల్ కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. కోటేశ్వర్లు నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి దేవి లక్ష్మీనరసయ్య చెప్పగా, దగ్గరి మిత్రుల సూచనల మేరకు విషాదంలో కూడా స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదాత పార్థివ దేహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, రామగుండం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండీ .ముస్తఫా, నారాయణదాసు మారుతి, పెంట రాజేష్ తోపాటు పలు పార్టీలకు చెందిన నాయకులు జే.వీ.రాజు, కోట రవి గౌడ్, ఐ.సత్యం, గాదం నందు, గట్ల రమేష్, తాంద్ర సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. దుఃఖంలో కూడా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించేలా ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్, రీజనల్ చైర్మెన్ కజాంపురం రాజేందర్, జోన్ చైర్మెన్ పి.మల్లికార్జున్ అభినందించారు.

## డొంకేశ్వర్ ఎంఈఓపై కలెక్టర్ గరంగరం

మెయిన్‌లో..

### విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే

# ఫిర్యాదుల పరిష్కార వేదిక

### సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ



**ఎడపల్లి, ఆగస్టు 7 ( జనంసాక్షి ) :** విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక కృషి చేస్తుందని సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ స్పష్టం చేశారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ, విద్యుత్ సమస్యలకు సంబంధించి ఎలాంటి సమస్య అయిన వినియోగదారులు ఫిర్యాదు చేసిన వెంటనే వారిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వినియోగదారులు రైతులు విద్యుత్ అధికారులకు సేకరించి బిల్లులను సకాలంలో చెల్లించడంతో పాటు బోరు మోటర్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్ వినియోగదారుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పరిష్కార వేదిక కృషి చేస్తుందని ఈ విషయంలో వినియోగదారులు ఎలాంటి ఆపోహలకు గురికావద్దని ఎరుకల నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ సభ్యులు సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మర్రిపల్లి రాజాగౌడ్, ట్రాన్స్ కో డీఈ ముక్త్యార్, ఏడీ ప్రభాకర్, ఏఈ కిషోర్ రెడ్డి, లైన్ మెన్ పవన్, జేఎల్ఎం లక్ష్మణ్, విద్యుత్ అధికారులు, వినియోగదారులు, రైతులు పాల్గొన్నారు.

### జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో..

# ఉపన్యాస పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన



**గోదావరిఖని, జనంసాక్షి :** మండల కేంద్రానికి చెందిన మానకొండూర్ మైనారిటీ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకల ఉపన్యాస పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా బహుమతులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. షేక్ జుబేర్, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, సి. హెచ్ చందు ఇంటర్మీడియట్ ద్వీతీయ సంవత్సరం బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్, అధ్యాపక బృందం అభినందించారు.

# కేరళ బార్డర్‌లో తెలుగు భక్తుల కోసం సౌకర్యాలు

### బిక్కనూర్ వారి సౌజన్యంతో మహాపాదయాత్రకు తగు ఏర్పాట్లు

### శ్రీ శాస్తా అన్న ప్రసాద చైర్మన్, గురుస్వామి గుడిపాటి చంద్రశేఖర్ శర్మ



**మెట్‌పల్లి, ఆగస్టు 07 (జనంసాక్షి) :** మహాపాదయాత్ర భక్తులకు శ్రీ శాస్తా అన్న ప్రసాదం భక్తులు,దాతల సహకారం తో అందచేస్తు కేరళ బార్డర్ లో తెలుగు భక్తుల కోసం బిక్కనుర్ వారి సౌజన్యం తో సౌకర్యాలు చేస్తున్నట్లు శ్రీ శాస్తా అన్న ప్రసాద చైర్మన్, గురుస్వామి గుడిపాటి చంద్రశేఖర్ శర్మ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణం లోని అయ్యప్ప స్వామి అలయం లో శ్రీ శాస్తా అన్నప్రసాద ట్రాస్టు సభ్యులు అలయంలో ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతు అడివారం అయ్యప్పన్ అన్నదాన క్షేత్రం కేరళ సరిహద్దు లో పరమపుజా పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ మధుసూధనానంద సరస్వతి స్వామి స్థాపించిన శ్రీ శాస్తా అన్న ప్రసాద సేవా ట్రస్ట్ బిక్కునుర్ వారి అధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తులకు కాలినడక వచ్చే డిసెంబర్ 15 మెదలుకోని జనవరి 15 వరకు కేరళ సరిహద్దు తుమ్మనపట్టి గుడలూర్ తమిళనాడు ప్రాతం లో అన్నప్రసాద వితరణ ,సాయంత్రం అల్పాహార వితరణ ఉంటుంది. భక్తులందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకోవలన్నారు. దాతలు విరాలలు ఇచ్చి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాలవలన్నారు.దాతలు రోజువారి ఖర్చు వివరములు ఫలాలకోసం 2 వేలు,పెరుగు కోసం రుపాయలు 2 ఐదు వందల,తేనీరు కోసం రుపాయలు 5 వేలు,అల్పాహారం కోసం రుపాయలు 10 వేలు, అన్న ప్రసాదం కోసం రుపాయలు 25 వేలు ఇవ్వలను కునే వారు మెట్‌పల్లి అలయకమిటీ ని ఆశ్రయించ లన్నారు. అనతరం అయప్పస్వామి అలయకమిటీ, గురుస్వాముల అధ్వర్యంలో సన్మాణ కాల్యక్రమం జరిగింది. పలువురు అన్నప్రసాద వితరణకు కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, అలయకమిటీ అధ్యక్షుడు దోమ్మటీ ప్రవిణ్, ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, చెట్లపెల్లి దేవేంధర్ గౌడ్,చెపురి రాము,పడిగెల నరేంధర్,బండి మణిదిఫ్,శ్రీ శాస్తా అన్నప్రసాద సేవట్రస్టు కోశాధికారి మెతిపెట లక్ష్మరెడ్డి, జాయింట్ సెకరెటరి కమ్మరిబస్కరచారి ,అర్చకులు ఆశోక్ శర్మ, సాగర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్‌ఈఏంఏం పోస్టులకు ఇంటర్వ్యూ

**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 07 (జనంసాక్షి)** : సింగరేణి ఆర్జీ2 ఏరి యా ఓసిపి3 గనిలో ఉన్న జనరల్ అసిస్టెంట్‌లకు హెచ్ఈఎంఎం పోస్టులకు ఇం టర్వ్యూలు నిర్వహించారు. గురువారం ఓసీపీ3 బేస్ వర్క్‌షాప్ కార్యాలంలో డివిజన్ అధికారులు జనరల్ అసిస్టెంట్ క్యాటగిరా1 నుండి జనరల్ అసిస్టె ంట్ హెచ్‌ఈఏంఏం పోస్టులకు అర్హత కలిగిన ఉద్యోగులకు ఇంటర్వ్యూ నిర్వహించడం ఈ ఇంటర్వ్యూలో 62 జనరల్ అసిస్టెంట్ హెచ్‌ఈఏంఏం ఖాళీలకుగాను అర్హత కలిగిన 16 మంది జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులు పాల్గొన్నారని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో కమిటీ సభ్యులు డిజిఎం (పర్స నల్) పి.అరవింద్ రావు, డీజీఎం (ఐఇడీ) మురళీకృష్ణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డివైఎస్ఇ డ్రిల్ సెక్షన్ రామకిషోర్, డివైపిఎం వంశీధర్, సంక్షేమా ధికారి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**ఆగస్టు07 (జనంసాక్షి)** :ఆగస్టు 1వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల కార్యక్ర మంలో భాగంగా రా యికల్ మండలం ఇటి క్యాల సెక్టర్ లోని ఇటిక్యాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఐదవ సెంటర్లో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు చేయడం జరిగింది... ముందస్తు రాఖీ పండగ సందర్భంగా రాఖీ పండుగ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిపాల గురించి మరియు ముర్రుపాల గురించి వాటి ప్రాముఖ్యత గూర్చి తల్లులకు వివరించడం జరిగింది.. పోషకాహారం గూర్చి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు గూర్చి మరియు దోమల నివారణ గూర్చి తీసుకునే ముందు జాగ్రత్తలు గూర్చి తెలియజేయడం జరిగింది. గర్భిణీలు బాలింతలు సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లల తల్లులు అంగన్వాడీ టీచర్లు కుంట సుజాత, మామిడి బుజ్జమ్మ, ఆశా కార్యకర్తలు రమాదేవి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు



**రాయికల్ ఆగస్టు 7(జనం సాక్షి):**రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామం లో బస్తీ కాలనీ లో ధర్మ జాగరణ ఆధ్వర్యంలో ఇంటింటికి రక్షాబంధన్ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు ప్రేమా నురాగాలకు సూచకంగా జరుపుకునే పండగే రక్షాబంధన్ ఈ పండగను కుమ్మరిపల్లి గ్రామంలో ఘనంగా యువకుల మధ్య ఉత్సాహంగా నిర్వహిం చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ ప్రముఖ్ సురేందర్, బొంగు రాజు (విడిసి చైర్మన్), పారిపెల్లి శ్రీనివాస్, పంచతి నరేష్, పంచతి బాలరాజ్, పంచతి రాజేందర్, పడాల శ్రీనివాస్, పడాల తిరుపతి, దొంతి మధు, కొడిమ్యాల శేఖర్, శీలం సంతోష్, పోతర్ల వెంకటేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణి దీర్ఘకాలిక సమస్యలపై ఐఎన్టీయూసీ నల్ల బ్యాడ్జీలతో నిరసన

### ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మేనేజర్‌కు సమస్యల వెల్లువ

**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 07 (జనంసాక్షి)** : సింగరేణి కార్మికులు చాలా రోజులనుండి ఎదుర్కొంటున్న వివిధ సమ స్యల పరిష్కారానికి ఐఎన్టియూసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాలు, ఏరియా ఉపాధ్యక్షులు కోటా రవీందర్ రెడ్డి సూచనల మేరకు కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఓసీపీ-1 గనిలో ఉద్యోగులు నల్ల రిబ్బన్ బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. గురువారం గని మేనేజర్ పాపాయ్యను కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులు సమస్యల సాధనకై ఐఎన్టియూసి గతం నుండి పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జులై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని, అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుడి సంవత్సర జీతంలో మూడు నెలలు ఆదాయపు పన్ను కట్టడానికే సరిపోతున్నదని, అధికారుల లాగా పేర్క్ పై ఆదాయపు పన్ను మాఫీ చేయాలని, సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 18 నెలలుగా నిర్వహించని సేఫ్టీ ట్రైపార్టిట్ సమావేశములను ఏర్పాటు చేయాలని, ఏరియాలో చాలా క్వాటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వాటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని, ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చాలన్నారు. 35శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని, ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల సమస్యను వెంటనే తీర్చాలని, వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని, కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్న దాదాపు



3700 విజిలెన్స్ కేసులను లోక్ అదాలత్ ఏర్పాటు చేసి ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృష్ట్యా అన్ని గనులు, విభాగాలల్లో ప్రత్యేక టాయిలెట్స్, రెస్ట్ రూమ్స్ ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ పేర్కొన్నారు. అలాగే ఆర్జీ-3 అడ్రియాలా ఏరియాలోని రోడ్డు మరమ్మతులు, నీటి సమస్యలు, సీఎంపిఎఫ్ చిట్టిలలో అవకతవకలు, ఆపరేటర్ల పదోన్నతి, ఏఎల్పి గనిలో మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలు, మౌలిక సదుపాయాలు, ఎస్అండ్‌డీలో సైకిల్ షెడ్డు నిర్మాణం, ఓసీపీ-1 నుండి 8వ కాలనీ నుంచి వచ్చే రోడ్డు మరమ్మతులు, గనిలో యంత్రాల పనితీరు, కొరత తదితర సమస్యలను విన్నవించి పరిష్కార దిశలో సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గని పిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి, ఏరియా కోశాధికారి కొలిపాక సారయ్య, నాయకులు మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జక్కుల చంద్రయ్య, తోకల ప్రవీణ్ రెడ్డి, ఉదయకుమార్, మడిపల్లి తిరుమలేష్, పాసర్తి రాజన్న, పార్వతి సతీష్, రాచర్ల వినయ్, చుంచు కొమురయ్య, పులి రాజు, సాతిని నాగరాజు, డి.కృష్ణమూర్తి, నరేష్, గంధం శ్రీనివాస్, ఆరిఫ్, చిట్టవేణి శ్రీనివాస్, ఒద్ది శంకర్, జహీరుద్దీన్, సంపత్, రంగు దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ అటెండెన్స్ రూల్స్‌ను మార్చాలి

### ◆ఆర్జీ-2 ఐఎన్‌టీయూసీ ఉపాధ్యాక్షుడు శంకర్ నాయక్



యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 07 (జనంసాక్షి) : సింగరేణిలో మెడికల్ అటెండెన్స్ రూల్స్‌ను మార్చాలని ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ యాజమాన్యాన్ని కోరారు. గురువారం ఓసీపీ-3 ప్రాజెక్టులోని బేస్ వర్క్‌షాప్‌లో ఉద్యోగులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజ్ బోర్డు సభ్యుడు జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు గని హెచ్‌ఓడీకి వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్‌ను మార్చాలని, గత నెల జూలై 30, 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్‌టీయూసీ భావిస్తుందన్నారు. అందువలన ఆ బోర్డును రద్దు చేసి తిరిగి నిర్వహించాలని కోరారు.అండర్ గ్రౌండులో అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్‌మెన్ మరియు ఈపీ ఆపరేటర్లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని,కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్‌కం టాక్స్ కట్టడానికి సరిపోతుందని, అందువలన కనీసం అధికారులలాగా పెర్క్‌పై ఇన్‌కం టాక్స్‌ను మాఫీ చేయాలని కోరారు.20సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్యదర్శి అక్రమ్, నాయకులు కొంగర రవీందర్, అయిరెడ్డి సంపత్ రెడ్డి, సాలిగామ మల్లేష్, చిలుముల అవినాష్, కంది శ్రీనివాస్, బర్ల రవీందర్, వెల్ది ఆనంతరాము, జగన్ లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 07,(జనం సాక్షి)** మండలం లోని వే ములకుర్తి బండమీది స్కూల్లో స్కూల్లో గురువారం అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి మాజీ సెక్రెటరీ పెంట లింబాద్రి మాట్లా డుతూ అందరూ పిల్లలకు పౌష్టిక ఆహారం తీసుకొని అం ద రూ ఆరోగ్యంగా ఉండాలని, నెల నెల వచ్చి సరుకులను తీసు కొని సూచించారు. ఆరోగ రీత్య వేడి చేసిన వాటర్ పిల్ల లకి ఇవ్వాలని, దోమకాటు వలన జాగ్రత్తగా ఉండాలని, డెం గు లక్షణాలను పిల్లలకు తల్లిదండ్రులకు సూచించారు.ఈ కా ర్యక్రమంలో డిసిసి మాజీ సెక్రెటరీ పెంట లింబాద్రి, మండల సేవాదళ్ సమితి అధ్యక్షులు నాంపల్లి వెంకటాద్రి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుర్ర ముత్యం, పిహెచ్ సుజాత , అంగన్వాడి టీచర్ కుమార్ టీచర్ పుప్పాల రమ్య, గర్భవతులు, టీచర్ వనజ, అంగన్వాడి వాలంటరీ అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు



**రాయికల్ ఆగస్టు7( జనం సాక్షి ):**రాయికల్ పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పద్మ శాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంఘ నాయకులు మాట్లాడుతూ... భారత దేశ సంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచే చేనేతకు గుర్తుగా దేశ వ్యాప్తంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షుడు బోగ రాజేశం, ఉపాధ్యక్షుడు దాసరి గంగాధర్, కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడేపు నర్సయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సామల్ల సతీష్ , రాజీవ్, సంఘ మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, గాజంగి అశోక్, బొమ్మకంటి రాంగోపాల్, మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, మాజీ కౌన్సిలర్ మ్యాకల కాంతారావు మామిడాల లక్ష్మీనారాయణ, హనుమాన్ దేవాలయం చైర్మన్ దాసరి గంగాధర్,దిలీప్, వాసం స్వామి ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకలో వ్యవసాయ మినీ మార్కెట్ యార్డ్ నిర్మించండి

**హుజురాబాద్ ఆర్డిఓ, జమ్మికుంట తాసిల్దార్‌కు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ల వినతి**



**వీణవంక ఆగస్టు 7 (జనం సాక్షి)** వీణవంక లో మినీ మార్కెట్ యార్డ్ కొరకు హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబును జమ్మికుంట తహసిల్దార్ ను కలిసిన జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు నాయకులు వీణవంక మండల చుట్టుప్రక్కల గ్రామాలు సుమారుగా 30 గ్రామాల వరకు ఉంటాయి. రైతులు పండించిన పంటను రైతులు అతిపెద్ద మార్కెట్ అయినా జమ్మికుంట కు కాటన్,మక్కా జొన్నలు,వడ్లు తీసుక పోవడం రావడం రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వీణవంక మండలం ఒకటి దీనిని దృష్టిలో ఉంచుకొని జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి పొన్నం ప్రభాకర్, హుజరాబాద్ నియోజవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు లను కలసి విన్నవించుకున్నారు.వారు సానుకూ లంగా స్పందించి మినీ మార్కెట్ ధాన్యం నిలువ చేసే గోదాము సాంక్షన్ కొరకు అనుమతి ఇవ్వడం జరిగింది ప్రభుత్వ అనుమతి కొరకు భూ స్థలం కేటాయింపు కొరకు హుజరాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు, జమ్మికుంట తహసిల్దార్ లకు వినతి పత్రంఇవ్వడం జరిగింది.వారు దానిని పరిశీలించి కేటాయిస్తామని సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి,మాదాసి సునీల్,ఎండి రషీద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి,పత్తి సమిరెడ్డి,చొక్కా రావు, యువజన కాంగ్రెస్ నాయకులు అఖిల్,ఆవాల రామకృష్ణ,మోటం శ్రీను, ఎం.డి రజాక్,తోపాటు తదితరులు పాల్గొన్నారు

## తల్లి పాలకు మించిన ఆహారం లేదు : సూపర్వైజర్ రేణుక




**గంభీరావుపేట ఆగ స్టు 07 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ ఆవరణలో ఉన్న సెక్టార్ వన్ సెక్టార్ 2 లోపిల్ల లకు తల్లిపాలు అత్యంత శ్రేష్టమనీ, చంటి పిల్లలకు చనుబాలిస్తేనే తల్లికి జన్మ ధన్యమైనట్లనీ సూపర్వైజర్ రేణుక అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో గురువారం రోజు తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవిం చిన గంలోపు బిడ్డకు ముర్రుపాలు అందించడం ఎంతో శ్రేయష్కరమన్నారు. పిల్లల్లో తలిపాలు రోగానిరోధక శక్తిని పెంచుతాయన్నారు. తల్లి పాలల్లో ఎన్నో పోషక విలువలు ఉంటాయన్నారు. పుట్టిన రోజు పిల్లకు 6 నెలల వరకు తల్లిపాలు అందించాలన్నారు. ఆనంతరం గర్భిణులకు శ్రీమంత చేసి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేణుక, తో పాటు సెక్టార్ల టీచర్లు ఏఎన్ఎం ఆయాలు తల్లులు పాల్గొన్నారు

## సిరిసిల్ల చేనేత ఆడబిడ్డకు అరుదైన గౌరవం



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 7.(జనంసాక్షి).** సిరిసిల్ల చేనేత ఆడబిడ్డకు అరుదైన గౌరవం దక్కింది. చేనేత రంగంలో ప్రత్యేక సేవలు అందించిన సిరిసిల్ల చేనేత కళాకారిణి వెల్ది రేఖ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకు న్నా రు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రేఖ గురువారం పురస్కారాన్ని అందుకున్నారు. ఇప్పటికే చేనేత రంగంలో అనేక అద్భుతాలను ఆవిష్కరించిన హరిప్రసాద్ ఎన్నో పురస్కారాలు అందుకుని ఉన్నారు. వెల్ది రేఖ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సిరిసిల్ల నేతన్నలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వం పెండింగ్ ఉన్న డీఏలను చెల్లిస్తూ పిఆర్‌సిని అమలు చేయాలి



**ముస్తాబాద్ ఆగస్టు 7( జనం సాక్షి):** ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న 5 విడుదల చేస్తూ, పిఆర్సి ని ప్రకటించాలన్నారు.డి ఎ అనేది ద్రవ్యోల్బణం కారణంగా పెరిగే జీవన వ్యయాన్ని భర్తీ చేయడానికి ఉద్యోగులకు చెల్లించే ఒక రకమైన భత్యం. అదేవిధంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పీఆర్‌సీ అమలు చేయాలి. కానీ గత పి ఆర్ సి, వేతన సవరణ సంఘం అమలుకు గడువు ముగిసి రెండేళ్లు గడిచిపోయినను ప్రభుత్వం ఇంతవరకు పి ఆర్ సి నీ అమలు చేయకపోవడం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేయడం జరిగింది .అదేవిధంగా పి ఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలన్నారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ప్రాథమిక పాఠశాలలకు తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమిస్తూ ప్రతి పాఠశాలకుఒకప్రధానోపాధ్యాయుడిని నియమించాలన్నారు.317 జీవన స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు వారి సొంత జిల్లాలకు పంపాలన్నారు.5571 పి ఎస్ హెచ్ ఎ పోస్టులు మంజూరు చేయాలన్నారు.జిల్లాలకు డీఈఓ పోస్టులను,రెవెన్యూ డివిజన్లకు డిప్యూటీ డిఈవో పోస్టులను, మండలానికి ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, మండల గౌరవాధ్యక్షులు, శ్యామ్ సుందర్ శర్మ,ముస్తాబాద్ మండల అధ్యక్షులు మహేశుని లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఓరగంటి భాస్కరాచారి, తదితరులు పాల్గొంటున్నారు

# హర్ ఘర్ తిరంగా మండల స్థాయి సమావేశం





**గంభీరావుపేటఆగస్టు7(జనం సాక్షి):** మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ జాతీయ , రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు నేడు హారిక తిరంగా మండల స్థాయి కార్యాశాల మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ,ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్ మండల కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయో ధులను స్మరించుకుంటూ త్యాగాలను భావితరాలకు తెలియపరచి జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా మరియు 13, 14 తేదీలలో గ్రామాలలో స్వతంత్ర సమర యోధుల యొక్క విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేయడంతో పాటు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆగస్టు 13 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి సాయంత్రం త్రివర్ణ పథకాన్ని మండల కేంద్రంలో త్రివర్ణ పతాకంతో ర్యాలీని నిర్వహించి ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందించడం జరుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు, బిద్ధి నర్సింలు, దుంపటి ఎల్లేందర్ ,ప్రధాన కార్యదర్శి రామాపురం, విగ్నేష్ గౌడ్ ,కార్యదర్శులు తోక స్వామి దేవరాజు, కోశాధికారి గుర్రం నాగరాజుగౌడ్, శక్తి కేంద్రం ఇన్చార్జులు పత్యం ఆంజనేయులు భాష వేణి సత్యనారాయణ కొక్కు దేవేందర్, యాదవ్ భూత అధ్యక్షులు దేవేందర్ గౌడ్, మహేష్ యాదవ్ దేవేందర్ గౌడ్ రంగు దేవరాజు మల్లు గారి శ్రీనివాస్ గౌడ్ దండవేణి నర్సింలు పుల్యా నాయక్ దేవేందర్ నాయక్ జంగిటి రమేష్ పెంద్యాల బాలయ్య మెట్టు నవీన్ శ్రీధర్ గౌడ్ నాయకపు నరేష్ మంద శ్రీనివాస్ రోడ్డ రాజు మూడం నరేష్ రమేష్ దండవేణి హరీష్ నారాయణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దేశభక్తి మార్గంలో దేశ ప్రజలు నడవాలి : సౌల క్రాంతి కుమార్



**ముస్తాబాద్ ఆగస్టు 7 (జనం సాక్షి)** :దేశభక్తి మార్గంలో దేశ ప్రజలు నడవాలి , సంకల్పంతో దేశ ప్రధాని హర్ గర్ తీరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ నెల 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో చేపట్టినంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కోసం మండల పార్టీ నాయకులతో కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బూతు స్థాయి అధ్యక్షులు తప్పని సరిగా ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలో హర్ ఘర్ పి రంగాపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. 15వ తేదీన గ్రామాలలోని ముఖ్య కూడలిలు ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరవేసేలా చూడాలని సూచించారు. దేశ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ గత నాలుగు ఏళ్లుగా హర్ గర్ తీరంగా కార్యక్రమాన్ని చేపడుతున్నారని వెల్లడించారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా మండల నాయకులు కృషి చేయాలని మండల అధ్యక్షు లు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు ఎదునూరి గోపి, బాధ నరేష్, మండల ఉపాధ్యక్షులు తిరుపతి, నాయకులు చిగురు, డీటీ సత్తయ్య, కుడుకల జనార్దన్, కమిటికార్ పద్మ, తదితరులు కలరు.ఈ కార్యక్రమం లో హర్ గర్ తిరంగాలి జిల్లా కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజగౌడ్,ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి,కోశాధికారి జిల్లెల్ల మల్లేశం,కార్యదర్శులు సర్దని నందం, ప్రశాంత్ రెడ్డీ లు, కుడుకల జనార్ధన్ మీసా శంకర్, కామేటి కారి పద్మ, బాధ నరేష్, చిగురు వెంకన్న,ధీటి సత్తయ్య, మీసా స్వామి, పీరల విజయ్, పిట్ల ఏల్లం బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మంథని రెనేహాస్పిటల్ లో పిల్లల ఓపివైద్య సేవలు ప్రారంభం



**కరీంనగర్ జిల్లా బ్యూరో /మంథని, ఆగస్టు 07 (జనంసాక్షి) :**గోదావరి ఖని కి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా.సత్యం బాబు గురు వారం రోజు మంథని పట్టణంలోని రేనే హాస్పిటల్ లో పిడియట్రిక్ ఓ. పి.వైద్య సేవలు ప్రారంభిం చినారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ... ఈ చిన్న పిల్లల వైద్య సేవలు ప్రతి మంగళ , గురువారం ఉ.9.00 గం నుండి 11.30 వరకు అందుబాటులో ఉంటాయని, మారుమూల గ్రామీణ ప్రాంతాలకు కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.సత్యం బాబు సేవలు మంథని రెనే హాస్పిటల్ లో అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మంథని పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వీలైనంత వరకు సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ శాసన సభ్యులు చందుపట్ల రాంరెడ్డి, పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 07 (జనం సాక్షి) :**నిజా మా బాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున శ్రీరాంసాగర్ ప్రా జెక్టు పరీవాహక ప్రాంతంతో పాటు నదులు, వాగుల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజలు అవసరం అయితే తప్ప ఇళ్ల బయటకు ఎవరూ రాకూడదని పేర్కొన్నారు. చేపల వేట, ఈత సరదా కోసం చెరువులు, కాల్వలు, కుంటలు, ఇతర జలాశయాల వద్దకు వెళ్లకూడదని సూచించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, తక్షణ పర్యవేక్షణ చేపట్టాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ప్రమాదం ఎదురైనా, లేక అత్యవసర పరిస్థితులు ఏర్పడి సహాయక చర్యలు అవసరమైన పక్షంలో కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08462 - 220183 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అయన సూచించారు.

## ముగిసిన ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాలు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరాహ స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా స్వామి వారి జయంతి ఉత్సవాలు కన్నుల పండుగ గా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చివరి రోజైనా గురువారం 108 కలశాలతో స్వామివారికి శత ఘటాభిషేకాన్ని ఆలయ అర్చకులు శ్రీ రామానుజ చార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మాదాసు సుజాత రవీందర్ దంపతుల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు. చివరి రోజు జయంతి ఉత్సవాల్లో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ ఈవో కాంత రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ జయంతి ముగింపు ఉత్సవాల్లో సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఇన్చార్జి ఎంపిఓ అల్వాల మారుతి, జూలపల్లి మాజీ ఎంపీటీసీ ముత్యాల దామోదర్ దంపతులు, కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్, ఇనగంటి రామారావు, అంబీర్ శ్రీనివాస్, ఇనగంటి మురళి, కటకం రవీందర్, కటకం నారాయణ, కమ్మగోని మల్లయ్య, గడ్డం బాపు గౌడ్ తో పాటు అధిక సంఖ్యలో పలు పార్టీల నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ పునః ప్రారంభం



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జనంసాక్షి) వేములవాడ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ మూడు సంవత్సరాల క్రితం నుండి వినియోగంలో లేదు. ఇటీవల కాలంలో 18 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటన చేయగా ఆ వార్డు మహిళలు త్రాగునీటికి ఇబ్బందులు అవుతున్నాయని వెంటనే వాటర్ ప్లాంట్ ప్రారంభించే దశగా చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే ప్రభుత్వ స్పందించి వార్తను పూర్తిస్థాయి మరమ్మత్తులు చేయించారు గురువారము మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ను వినియోగము లోకి తీసుకొచ్చిన ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలుపుతూ వాటర్ ప్లాంట్ నిరంతరంగ కొనసాగే విధంగా చూడాలన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్న తీర్చే విధంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కృషి చేస్తారన్నారు. అదే క్రమంలో మీకు వాటర్ ఫాంట్ కూడ వినియోగములోకి తీసుకు రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నామాల పోశెట్టి,చిలక రమేష్, పులి రాంబాబు గౌడ్, బాబున్, కూరగాయల శ్రీశైలం, కొండ నరసయ్య, కొండ శేఖర్, చందు, అంబాటి చందు,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు తోట లహరిక, తో పాటు వార్డు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి శిక్షణ : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ముస్తాబాద్ ఆగస్టు 7 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలాల్లో అన్ అకాడమీ ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్ ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు రూ. లక్షల విలువైన కార్పొరేట్ స్థాయి శిక్షణ ఉచితంగా అందిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ కళాశాలల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అన్ అకాడమీ ఆన్లైన్ క్లాస్ లను కేకే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లా డుతూ, విద్య ద్వారానే మార్పుసాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం రూ. లక్షలు విలువ చేసే ఆన్లైన్ శిక్షణ తరగతులు ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. విద్యార్థి పాఠాలు చక్కగా విని నోట్స్ రాసుకోవాలని సూచించారు. రోజు వాటిని మరోసారి చదువుకోవాలని పేర్కొన్నారు. పాఠాల్లో ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణలో భాగంగా వచ్చే టెస్ట్ సిరీస్ ను ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ తెలిపారు. దీంతో ఐఐటీ, జే ఈ ఈ, నీట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించే అవకాశం ఉంటు ందని పేర్కొన్నారు.దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతి కతను వినియోగించుకుని మన జిల్లాలోని విద్యార్థులకు కూడా అంది స్తున్నామని తెలిపారు.ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతా యని వివరించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అది కారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎమ్మార్వో సురేష్, ఎంపీడీవో లచ్చులు, అంగన్వాడి సూపర్వైజర్ అరవింద, అంగన్వాడి టీచర్ సుంచులత కళాశాల ప్రిన్సిపాల్, ఉదయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, కొండం రాజిరెడ్డి, వెల్మల రాంరెడ్డి, మాజీ ఎంపిటిసిలు గజ్జెల రాజు, గుండెలీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాజీ ఉపాధ్యా యుడు వడ్లకొండ చంద్రం, విద్యార్థులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల సమన్వయ కమిటీ సమావేశం

### •నూలి పురుగుల నివారణ పై మండల టాస్కోఫ్ఫోర్స్ సమావేశం



**కథలాపూర్, ఆగస్టు 7 (జనం సాక్షి)**కథలాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కథలాపూర్ మండల వైద్యాధికారులు డా.పి.సింధుజ, డా. రచన ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం పై మండల సమన్వయ కమిటీ సమావేశం(మండల్ టాస్క్ ఫోర్స్ మీటింగ్) నిర్వహి ంపమైనది. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. సింధూజ నులిపురుగుల నివారణదినోత్సవం ఈనెల ఆగస్టు 11వ తేదీన సోమవారం రోజున అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో, నిర్వహింపబడుతుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో లి1సం. నుండి 19సం.ల వయస్సు గల పిల్లలందరికీలి ఆల్బెండజోల్ మాత్రలు వేసి నులిపురుగుల నివారణకు చర్యలు చేపడతామని తెలిపారు.తేదీ 11.08.25 సోమవారం రోజు మాత్రలు వేసుకోని (పాఠశాలకు రాని) పిల్లలకు లిమొప్ అప్ డేలి రోజు తేది.18.08.25 ఆల్బెండజోల్ మాత్రలు వేసి పిల్లలలో నులిపు రుగుల నివారణకు చర్యలు తీసుకుంటామని వివరించారు. అందరు మండల అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఆశా కార్య కర్తలు, ఏ. ఎన్.ఎం.లు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పిల్లలలో నులి పురుగులు లేకుండా చేసి వారిలో పోషకాహార లోపం మరియు రక్తహీనత ఏర్పడకుండా చేసి మంచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుటకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో కథలాపూర్ ఎం పీ డీ ఓ. ఎం.శంకర్ గారు, ఎం ఈ ఓ.యల్ .శ్రీని వాస్, ఆరోగ్య పర్యవేక్షకులు తిరుమల శ్రీధర్, సి.జ్యోతి, ఐసీడీస్ సూపర్వైజర్ అహ్మదీ, ఉపాధ్యాయులు జి.అశోక్ పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా మండల స్థాయి కార్యశాల



**గంభీరావుపేట ఆగస్టు 7 (జనం సాక్షి):**మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జాతీయ , రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు నేడు హర్ ఘర్ తిరంగా మండల స్థాయి కార్యాశాల మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్ మండల కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలను భావితరాలకు తెలియ పరచి జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా మరియు 13 14 తేదీలలో గ్రామాలలో స్వతంత్ర సమరయోధుల యొక్క విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేయడంతో పాటు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆగస్టు 13 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి సాయంత్రం త్రివర్ణ పథకాన్ని గౌరవప్రదంగా అవనతం (తీసివేయాలి) చేయాలి, మండల కేంద్రంలో త్రివర్ణ పతాకంతో ర్యాలీని నిర్వహించి ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బిద్ధి నర్సింలు, దుంపటి ఎల్లెందర్ ,ప్రధాన కార్యదర్శి, రామాపురం విగ్నేష్ గౌడ్, కార్యదర్శులు తోక స్వామి, దేవరాజు కోశాధికారి గుర్రం నాగరాజుగౌడ్, శక్తి కేంద్రం ఇన్చార్జులు పత్యం ఆంజనేయులు భాష వేణి సత్యనారాయణ కొక్కు దేవేందర్, యాదవ్ భూత అధ్యక్షులు దేవేందర్ గౌడ్, మహేష్ యాదవ్, దేవేందర్ గౌడ్ రంగు దేవరాజు మల్లు గారి శ్రీనివాస్ ,గౌడ్ దండవేణి నర్సింలు పుల్యా నాయక్ దేవేందర్ నాయక్ జంగిటి రమేష్ పెండ్యాల బాలయ్య, మెట్టు నవీన్ శ్రీధర్ గౌడ్ నాయకపు నరేష్, మంద శ్రీనివాస్ రోడ్డ రాజు మూడం నరేష్ రమేష్ దండవేణి హరీష్ డాక్టర్ నారాయణ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం అందిస్తూ :పాఠాలు బోధించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ముస్తాబాద్ ఆగస్టు 7( జనం సాక్షి):** ముసాబాద్ పట్టణంలో ఇందిరమ్మ కాలనీలో అంగ న్వాడి భవనాన్ని కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్ర్శీ . ప్రైమరీ విద్య బలోపేతానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు. తీసుకుంటున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదేశించారు. ముస్తాబాద్ ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కేకే మహేందర్ రెడ్డి తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా ముస్తాబాద్ ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని ప్రారంభించామని వివరించారు. అంగన్వాడీల కోసం నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఆడుతూ. పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. పక్కా భవనాలతో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని ఇబ్బందులు తొలగిపోతున్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. అన్నిటికి మూలం. అన్నిటికి మూలం అంగన్వాడీ విద్య అని కే కే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో మొత్తం 98 అంగన్వాడీ కేంద్రాలను నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రీ ప్రైమరీ విద్య బలంగా ఉంటేనే మిగతా విద్యా అభ్యాసానికి ఇబ్బందులు రావని వివరించారు. నూతన అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇంకా ఎక్కడైనా అంగన్వాడీ కేంద్రంలో అవసరం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అసంపూర్తిగా నిలిచిన భవనాలను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించేలా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో కార్పోరేట్ స్థాయి శిక్షణను ఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎమ్మార్వో ఆర్ సురేష్, ఎంపీడీవో లచ్చులు , సిడిపిఓ ఉమా రాణి, అంగన్వాడి సూపర్ వెదర్ వడ్లకొండ అరవింద, అంగన్వాడి టీచర్ సుంచులత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, వైస్ చైర్మన్ వెల్మల రాంరెడ్డి , కొండం రాజు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు వనిత, దీటీ నర్సింలు, చిట్లేని అంజన్ రావు, మాజీ ఎంపిటిసి గజ్జెల రాజు, గుండెలీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిగారి శ్రీనివాస్, రంజాన్ నరేష్, శీల ప్రశాంత్, వడ్లకొండ చంద్రం, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రుద్రంగిలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు రక్షాబంధన్




**రుద్రంగి ఆగస్టు 7( జనం సాక్షి)**ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం రుద్రంగి లోని అన్ని పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేను నీకు రక్షా నీవు నాకు రక్షా మనం ఇద్దరం దేశానికి రక్షాఅంటూ ప్రతి ఒక్కరం దేశాన్ని, ధర్మాన్ని,ప్రకృతి ని, పంచభూతాలను,సమాజాన్ని రక్షించాలని, భారతీయతను కాపాడాలని సంకల్పంతో రాఖీ కట్టుకొని రక్షా బంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ ఎలికట్టే మహేందర్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ... రాఖి పండుగ అనేది అన్న చెల్లెలు, అక్క తమ్ముడు కట్టుకునే పండుగ మాత్రమే కాదు ఈ రక్ష బంధన్ కి చాలా ప్రముఖ్యత ఉందని,రక్షా అనేది ఒక కార్యం మొదలు పెట్టినపుడు వారు విజయం సాధించి రావాలని ఒక సంకల్పంతో కట్టుకునే రక్షా నే ఇది అని,ప్రతి ఒక్కరు కూడా ప్రతి సందర్భంలో కూడా దేశ భక్తిని చాటుకొని దేశానికీ రక్షాగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్ది శ్రవణ్, పడాల నరేష్, బొబ్బిలి గణేష్, గోసికొండ నవీన్, బొబ్బిలి జగదీష్, బొబ్బిలి ప్రశాంత్, బద్దం టీంకు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు ఉన్న వాళ్ళకే ఇందిరమ్మ ఇళ్లా?

### ఇల్లు లేని,కిరాయి ఉన్నవాళ్ల అర్హులైన వారికి ఇవ్వాలంటూ..పిర్యాదు.



**ఇబ్రహీంపట్నం,ఆగస్ట్ 07, (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం గోదురు గ్రామంలో ఇల్లు ఉన్న వాళ్లకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం ఇచ్చారంటూ గోదురు గ్రామ వాసి గోపు లలిత అనే మహిళ మండల డెవలప్మెంట్ ఆఫీసర్ కు పిర్యాదు చేశారు, వివరాల్లోకి వెళితే గోదురు గ్రామంలో రాచకొండ సునీత అను వ్యక్తికి ఇంటి నెంబర్ 6-18 నెంబరు గల ఇల్లు ఇప్పటికే ఉందని వారు అందులోనే నివాసం ఉంటున్నారనీ, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేసింది. ప్రభుత్వం కేటాయించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కోటలోని ఇందిరమ్మ ఇండ్లను ఒక బిఆర్ఎస్ నాయకుడు వారికి దగ్గరి బంధువు అని ఇల్లు ఉన్న వారికి ఇచ్చుకున్నారని పిర్యాదు దారు వాపోతున్నారు. గోదురు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు, కిరాయికి నివాసం ఉంటున్నవారు చాలామంది ఉన్నారని దయచేసి ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాల్సిందిగా గోపు లలిత అధికారులను కోరారు.

## చండీ యాగాన్ని నిర్వహించిన బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు సునీల్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** లోక కళ్యాణార్థం, మంథని ప్రాంత ప్రజలు పాడిపంటలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రపట్ల సునీల్ రెడ్డి చండీయాగాన్ని చేపట్టారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్స్ లో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి వారి తల్లిదండ్రులు మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి వసుమతి తో కలసి మహాచండి హెూమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ...లోక కళ్యాణర్ధం, మంథని నియోజకవర్గ ప్రజలందరు పాడి పంటలు, సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని, దేవాలయల పరిరక్షణ కొరకై ఈ చండి యాగం శ్రీ పాలేపు చంద్ర శేఖర్ శాస్త్రి చే మూడు రోజుల పాటు నిర్వహించడం ఈ చండీయాగాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్సైకి రాఖీ కట్టిన కృష్ణవేణి విద్యార్థులు



**రుద్రంగి ఆగస్టు 7 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి హైస్కుల్లో 9వ తరగతి విద్యార్థులు గురువారం స్థానిక ఎస్సై శ్రీనివాస్, మరియు సిబ్బందికి పోలీస్ స్టేషన్ లో రాఖీలు కట్టారు. పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు అలాగే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ యాజమాన్యం రాఖీలు అందజేశారు. అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచార విభాగ్ మహేందర్ స్థానిక బిజెపి నాందేడ్ వెంకటేష్ మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విద్యార్థులకు రాఖీలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## భోగే లింగయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంరత్నా పూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు బోగే లింగయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి గురువారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భోగే లింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. అనంతరం ఆయన కుమారుడు భోగే ప్రకాష్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, దేవునూరి శ్రీనివాస్, ఎరుకల బాపూరావు, కండె పోషం, చాంద్ పాషా రత్నాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, రామగిరి మండలంకాంగ్రెస్పార్టీ పాల్గొన్నారు.

## ఆటో ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థిని పరామర్శించిన కేకే



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 07, (జనంసాక్షి)** : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆటో బోల్తా పడి అశ్విని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 10వ తరగతి చదువుతున్న విద్యార్థి అర్షద్ రిజ్వాన్‌ను గురువారం కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేంద ర్‌రెడ్డి పరామర్శించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో ఫోన్‌లో మాట్లాడి గాయపడిన విద్యార్థికి వైద్య ఖర్చుల కింద ఆర్థిక సహాయం అందించాలని కేకే మహేంద్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ పరామర్శలో కేకే మహేందర్‌రెడ్డి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, బండారి బాల్‌రెడ్డి, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, చెన్ని బాబు, పుల్లయ్యగారి తిరుపతిగౌడ్, గంట బుచ్చగౌడ్, నంది కిషన్, పందిర్ల లింగగౌడ్, అంతేర్పుల గోపాల్ ఉన్నారు.

## అవగాహన లేని డ్రైవర్‌తో మాస్టర్ మైండ్ పాఠశాల బస్సు డ్రైవింగ్

### చర్యలు తీసుకోవాలంటూ బిజెపి నాయకులు ఫిర్యాదు



**ఎల్లారెడ్డిపేట,ఆగస్టు 07, (జనం సాక్షి)** : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజమన్యం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని డ్రైవింగ్ అర్హత లేని వ్యక్తితో స్కూల్ బస్సును నడిపిస్తున్నారని గురువారం అతి వేంగా, అజాగ్రత్తగా విద్యార్థులను తీసుకెళ్లుతున్న పాఠశాల బస్సును ఆపి బిజెపి నాయకులు డ్రైవర్‌ను మందలించారు. అనంతరం పాఠశాల వద్దకు వెళ్లి పాఠశాల యాజమన్యాన్ని ఇదేంటని ప్రశ్నిస్తే దురుసుగా ప్రవరిస్తున్నారని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని ఎంఈఓ దృష్టికి తీసుకెళ్ళగా ఎంఈవో స్కూల్‌ను సందర్శించి సంఘటనపై పూర్యాపరాలు పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని మోటర్ వెకిల్ అధికారికి ఫిర్యాదు చేశారు.

## దుమాల ఏకలవ్య పాఠశాలలో వైరల్ ఫీవర్స్ వచ్చాయి



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 07, (జనంసాక్షి)** : ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో గల ఏకలవ్య గురుకుల పాఠశాలలో గురువారం ఫుడ్ పాయిజన్ జరిగిందని సోషల్ మీడియాలో వైరల్ అయ్యిందని అలాంటిది ఏమి లేదని వైరల్ ఫివర్ వచ్చాయని మండల విద్యాధికారి జి. కృష్ణహరి అన్నారు. ఎంఈవో సోషల్ మీడియా వదంతులు రాగానే వెంటనే స్పందించి హాస్టల్‌కు వెళ్లి విద్యార్థులను కలిసి వారితో మాట్లాడారు. ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని కొందరు విద్యార్థులు వైరల్ ఫివర్‌తో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారికి బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసి ల్యాబ్‌కు పంపడం జరిగిందని వాటికి సంబంధించిన రిపోర్ట్స్ శుక్రవారం వస్తాయని ఎంఈఓ తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. విద్యార్థులకు ఏ విధమైన సమస్యలు వచ్చిన తల్లిదండ్రులకు సమాచారం అందిస్తామని అన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## టిఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో రక్షాబంధన్

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 07, (జనంసాక్షి)** : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టిఎస్ఎస్ఓ ఎల్లారెడ్డిపేట శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమానికి టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులతో రక్షాబంధన్ విశిష్టత, దేశంలో జరుగుతున్న అన్యాయాలకు, ఆకృత్యాలకు వ్యతిరేకంగా సోదరి, సోదరాబావమే అసలైన పరిష్కారమని లక్ష్మి నివాస్ అన్నారు. దేశ ఐక్యతను చాటి చెప్పే గొప్ప ఉద్దేశమని చెబుతూనే పురాణాల కాలం నుండి సంస్కృతి, సాంప్రదాయాలకు అసలైన అర్థాన్ని చెప్పే గొప్ప పండుగ రక్షబంధన్ అని అన్నారు. కలిసి చదువుకుంటున్న విద్యార్థినిలు తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, టిఎస్ఎస్ఓ ఎల్లారెడ్డిపేట మండల నాయకులు వినయ్, సిద్ధార్థ్ రాజ్ కుమార్, అర్హర మనోజ్ఞ, సమీక్ష కుమార్, అరుణ్, స్వరూప పాల్గొన్నారు.

# లక్ష కిలోమీటర్ల రథయాత్ర విజయవంతమే లక్ష్యం

## డాక్టర్ విశారదన్ మహారాజ్‌తో సన్నాహక సమావేశం



**సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి)** : బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ తలపెట్టిన లక్ష కిలోమీటర్ల రథయాత్ర పెద్దపల్లి జిల్లాకు చేరుకునేందుకు సిద్ధంగా ఉండడంతో, గురువారం బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది కోడం అజయ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాతంగి రేవంత్, జిల్లా నాయకులు ఏదుల్లా శంకర్, మండల అధ్యక్షులు ఆవు నూరి సతీష్ కుమార్, సీనియర్ నాయకులు క్యాదాసి రమేష్ తో పాటు రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ తదితరులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాకు చేరుతున్న సందర్భంలో లక్ష కిలోమీటర్ల రథయాత్రను దిగ్విజయవంతం చేసేందుకు బీసీ ఎస్సీ ఎస్టీలు అభిమానులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం లక్ష్యంగా విశారదన్ మహారాజ్ నాయకత్వంలో 90% ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీలు రథయాత్రలో కలిసి రావాలన్నారు. 10 శాతం లేని అగ్రవర్ణాలు 90% ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లతో అధికారాన్ని చేజిక్కించుకొని, తమ వర్గ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వివిధ పార్టీలలో ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీలను కేవలం బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ వంటి ఇతర పార్టీలు కూడా ఓటు బ్యాంకు వరకే వాడుకొని, అధికారం వచ్చిన తర్వాత, బీసీ,ఎస్సీ,ఎస్టీలను అణగదొక్కుతున్నారని, వీటన్నింటినీ రూపుమాపేందుకే డాక్టర్ విశారదన్ మహారాజ్ గతంలో బీసీ ఎస్సీ ఎస్టీలను చైతన్యం చేసేందుకు ఐదువేల కిలోమీటర్లు మొదలుకొని పదివేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారని, తద్వారా బీసీ, ఎస్సీ,ఎస్టీలు కొంత మేరకు చైతన్యమై విషాదం బాటలో నడుస్తున్నారని, ఇటీవల కాలంలో బీసీ ఎస్సీ, ఎస్టి జేఏసీ నిర్మాణం చేసి డాక్టర్ విశారదన్ మహారాజ్ రాష్ట్రవ్యాప్తంగా లక్ష కిలోమీటర్ల రథయాత్రకు పూనుకొని అదిలాబాదు నుండి ప్రారంభించిన లక్ష కిలోమీటర్ల రథయాత్ర అదిలాబాద్ జిల్లా ముగించుకొని పెద్దపల్లి జిల్లాకు చేరుకొనుందని, లక్ష కిలో మీటర్ల రథయాత్రలో భాగంగా డాక్టర్ విశారదన్ మహారాజుకు పెద్దపల్లి జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీలు అందరూ లక్ష కిలోమీటర్ల పాదయాత్రలో భాగస్వామ్యం కావాలని, అప్పుడే రానున్న ఎన్నికల నాటికి రాజ్యాధికారం మన చేతికి వస్తుందని డాక్టర్ విశారదన్ మహారాజ్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని రెడ్డి వెలుమలు తప్ప, ఏ ఇతర బిసి ఎస్సి ఎస్టీలు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించలేదని బీసీ ఎస్సీ ఎస్టీలను చైతన్యం చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలోని ధర్మసమాజ్ పార్టీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించబోతున్నామన్న సాంకేతాలు రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వాలన్న, లక్ష్యంతో డాక్టర్ విశారదన్ మహారాజ్ తన కుటుంబాన్ని వదిలి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల కోసం లక్ష కిలోమీటర్ల రథయాత్ర చేస్తున్నట్లు ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో లక్ష కిలోమీటర్ల రథయాత్ర భారీ ఘన స్వాగతం పలకాలని, అగ్రవర్ణ పార్టీల గుండెల్లో గుబులు పుట్టించాలని పిలుపునిచ్చారు. రాజ్యాధిక ారమే లక్ష్యంగా రాజ్యాధికా రానికి చేరువలో ఉన్న మనం బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల్ని చైతన్యం చేయడంలో నిరంతరం శ్రమించాలని సూచిం చారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీలు విషార దన్ మహారాజ్ చేస్తున్న కార్యక్ర మాలలో భాగస్వామ్యం అవుతున్నారని ఇంకా వివిధ పార్టీలలో ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీలు రాజీనామాలు చేసి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అగ్రవర్ణ పార్టీలలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు ఇప్పటికైనా ఆ పార్టీల బానిస సంకెళ్లను తెంపుకొని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే, స్వేచ్ఛ సమానత్వాన్ని కోరే ధర్మ సమాజ్ పార్టీని బలపరచాలని పలువురు కోరారు.

# పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి



### ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి)** : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు పోటీ చేసి రాజకీయంగా రాణించాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రాంమూర్తి అన్నారు. పద్మశాలీల ఆత్మ గౌరవ దినోత్సవమైన జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక పూసాల రోడ్ లో చేనేత కార్మికులను సన్మానించి,స్వీట్లు పంపిణీ చేసి చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు వేముల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ ఓదెల దేవస్థాన చైర్మన్ గా చీకట్ల మొండయ్య, డైరెక్టర్ గా సామల యమున లకు నియామకానికి అవకాశం కల్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు జిల్లా పద్మశాలీ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికులకు ఆదుకోవాలని , ప్రభుత్వ పరంగా అమలయ్యే సంక్షేమ పథకాలను చేనేత కార్మికులకు అందించాలని కోరారు. జిల్లా పద్మశాలి సంఘం చేనేత కార్మికులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం చేనేత కార్మికులను, మహిళలను నేత వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ సామల యమున -హరికృష్ణ దంపతులను సత్కరించారు . ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా మురళి, ప్రధాన కార్యదర్శి తుమ్మ రాములు, పోపా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రచార కార్యదర్శి గాదాసు రవి, జిల్లా సంఘం నాయకులు పెగడ పరశురాములు, ఆడెపు చంద్రమౌళి, చిప్ప భాస్కర్, భూర్ల ధనుంజయ్, ఎజిపి దూడం ఆంజ నేయులు, లయన్స్ క్లబ్ ప్రతినిధి మాటేటి శ్రీనివాస్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు దూడం రమేష్, వర్తక సంఘం నాయకులు వెంగళ లింగమూర్తి, సుంక చంద్రయ్య, కామని వెంకట రమణ, ఎలిగేటీ రమేష్, పెగడ శ్యాం సుందర్, గోలి శ్రీనివాస్, మేరుగు వెంకటేష్, సుంక మహేష్, ఎల్లే రాజు, దూడం లింగ మూర్తి, వెంగళ భిక్షపతి, వల్స చందు , కామని సురేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో నేత కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# బిజెపితోనే సామాజిక న్యాయం

- బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 07 (జనంసాక్షి) :** బీసీలకు సామజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. గురువారం మీడియా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ అన్ని వర్గల సంక్షేమే బీజేపీ లక్ష్యం అన్నారు సామాజిక న్యాయం బీజేపీ తోనే సాధ్యం అన్నారు. బీసీలకు న్యాయం చేసింది బీజేపీ మాత్రమే బీసీ ప్రధాని నరేంద్ర మోదీ మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ప్రసుత రాష్ట్ర పతి ద్రౌపది ముర్మ లాంటి సామాన్యులను గౌరవ స్థానాలకు చేర్చిన ఘనత బీజేపీదేనని అన్నారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ఇచ్చి, మైనారిటీ రిజర్వేషన్ అమలు చేయడం మోసం కాదు అంటే మరేంటి?పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీల కోసం ఏ పని చేశారో ఒక్కటైనా చెప్పగలరా?బీసీ ఓటుతో గెలిచి మైనారిటీ వర్గాలకే పదవులు ఇచ్చారని విమర్శలు చేశారు. బీజేపీ బీసీలకు గౌరవం, అవకాశాలు, భవిష్యత్తు ఇస్తోంది కాంగ్రెస్ మాయ మాటలు మాత్రమే.బీసీలను ఓటు బ్యాంక్గానే కాదు, నాయకత్వ శక్తిగా చూస్తుందన్నారు. బీజేపీ.మోదీ పాలనలో బీసీకి గౌరవం ఉంది కాంగ్రెస్ పాలనలో మోసం మాత్రమే ఉంది.బీసీల పేరుతో పిక్నిక్లు చేస్తున్న వారిని ప్రజలు ఎప్పటికైనా గమనిస్తారు.బీసీల హక్కుల కోసం పోరాడేది బీజేపీ .బీసీ ఓటుతో ఎక్కి, మైనారిటీ ఆశీర్వాదంతో పదవులు పంచుకుంటే అది సేవ కాదు, 'సెటప్'!అని దుయ్యాబట్టారు డిక్లరేషన్ పేరు బీసీ... డెసిషన్ మొత్తం మైనారిటీ ఇదేనా కాంగ్రెస్ మంత్రిత్వ తంత్రం?అని హెద్దవ చేశారు ఎన్నికల ముందు బీసీ పేరు, అనంతరం మైనారిటీ సెటిల్మెంట్ ఇది కొత్త రాజకీయ ప్రేమకథ బీసీలకు దక్కే న్యాయం ప్రెస్ నోట్లోనే మిగిలిపోతుందా అని తీవ్ర స్థాయి లో విరుచుకు పడ్డారు. అదే విదంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు ఆగష్టు 15 వ తేదీ వరకు జిల్లాలో హర్ గర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, నిమ్మల శ్రీనివాస్, బీజేపీ నాయకులు డాక్టర్ కొండ ఆశన్న,అమంద్ విజయ్, రాంచందర్,మాస్టర్ శంకర్, సంతోష్, ముత్యాలు, నారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జగన్ రెడ్డి,భూపాల్రెడ్డి, మల్లేష్ గుప్తా, రాదా, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రధానోపాధ్యాయులకు
## ఆల్బెండజోల్ మాత్రలపై అవగాహన



**బోధన్, ఆగస్టు 7 (జనంసాక్షి) :** బోధన్ మండలంలోని అన్ని యాజమా న్యాల అన్ని మాధ్యమాల ప్రాథమిక ,ప్రాథమికోన్నత , ఉన్నత,పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆల్బె ండజోలు మాత్రలపై అవగాహన సదస్సును శాస్త్రం నిర్వహించారు మాత్రమే మండల పరిషత్ బోధన్ సమావేశపు హాలు నందు సమావేశం నిర్వహిం చడం జరిగిందని ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి డాక్టర్ అంబిక, డాక్టర్ విఠల్ మాట్లాడుతూ, ఆగస్టు 11వ తారీఖు నాడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించబడుతుందని, 1,2 సంవత్సరాల లోపు పిల్ల లకు సగం మాత్ర చూర్ణం చేసి ఇవ్వాలని, 2,3 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర మధ్యాహ్నం భోజనం తర్వాత ప్రతి పాఠశాలలో నమలి మింగేలా చూడాలని, పేగుపురుగులు మానవ పేగులో జీవించగల పరాన జీవులని వీటి ద్వారా పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి లేకపో వడం, బరువు తగ్గ డం, బలహీనత గా విద్యార్థులు ఉంటారని,ప్రతి పాఠశాలలో మాత్రలు విద్యార్థులు నమిలి మింగేలా చూడాలని చెప్పడం జరిగింది. మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ ఈనెల 11వ తారీఖు నాడు విద్యార్థులందరూ హాజరయ్యే విధంగా విద్యార్థులందరికీ మాత్రలు మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత అందించాలని చెప్పడం జరిగింది. మండలంలో నిర్వహించే టిఎల్ఎం మేలకు ఉపాధ్యాయులందరూ టిఎల్ఎం తయారుచేసు కొని ఉంచు కోవాలని చెప్పడం జరిగింది.ప్రతి అందరూ ఉపాధ్యా యులు తప్పనిసరిగా ఫేషియల్ ఆప్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పడం, ప్రతిదినము ఉపాధ్యా యులందరూ ఫేషియల్ ఆప్లో హాజరు వేసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీవో మధుకర్, పెంటాకుర్దు కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు రత్నాకర్ నగేష్, సిఆర్పిలు విజయ్ ,రేఖ, శివానంద్ , దేవానంద్ మండలములోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్ రఫిక్ను సన్మానించిన పూర్వ స్నేహితులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రఫిక్ ను టెన్త్ క్లాస్ పూర్వ స్నేహితులు శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ మిత్ర బృందం మేకల సంపత్ ,టెక్కం కుమార్, ముక్త సంతోష్ , శరత్ కుమార్, ఇరుగురాల చందర్, హైమద్ ,మహేష్ ,మట్ట మల్లేష్ ,పొన్నం శ్రీను, వకులాభరణం శ్రీనివాస్ , డాక్టర్ గణేష్ , దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మల్లాపూర్, ఆగస్టు01(జనంసాక్షి):** వేంపల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని గురువారం అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు .ఈ సందర్భంగా అంగన్ టీచర్స్ వైద్య సిబ్బంది మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే గంటలోపు వచ్చే ముర్రిపాలు బిడ్డకు పట్టిస్తే వ్యాధి నిరోధక శక్తి జీవితాంతం పనిచేస్తుందని అన్నారు.అలాగే తల్లి పాలు వలన త ల్లికి బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని. బిడ్డకు క్రమం తప్పకుండా వ్యాక్సిన్ టికాలు వేస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లిపాల వలన కలిగే లాభాలను ప్రాముఖ్యతను వివరించారు ఐసిడిఎస్ ద్వారా సరఫరా చేస్తున్నా బాలామృతం ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిట్టపల్లి జలపతి రెడ్డి. ఎంఎల్హెచ్ పి .శైలజ ఏఎన్ఎం కోమల. అంగన్వా టీచర్స్ భాగ్యలక్ష్మి నర్మద జ్యోతి ఆశ కార్యకర్తలు వసంత రమణమ్మ బాలింతలు గర్భవతులు పిల్లలు పాల్గొన్నారు.

## ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు



**మల్లాపూర్, ఆగస్టు07 (జనంసాక్షి):** మండలం చిట్టాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ , మండల పరిషత్ పాఠశాలల్లో ఆజాద్ హింద్ సేన ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంస్కృతిలో భాగమైనటువంటి పండగలు ప్రజల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని ముఖ్యంగా రాఖీ పౌర్ణమి పండగ నీకు నేను రక్ష నాకు నీవు రక్ష మనం దేశానికి రక్ష అంటూ ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు అన్నా చెల్లెలు అనుబంధానికి వారి ప్రేమానురాగాలకు ప్రత్యేకగా నిలుస్తుందని తెలియజేసి రాఖీ పౌర్ణమి పండగ విశిష్టతను తెలియజేశారు ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రాజు కొండ గణేష్ దువ్వ నవీన్ మహేష్ రవి స్వామి సత్యనారాయణ భూమేశ్వర్ రమణ అరుణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాలలో ముందస్తు
## రాఖీ పండుగ వేడుకలు



**రుద్రంగి ఆగస్టు 7 (జనంసాక్షి) :** రుద్రంగి మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చాలా ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.అన్నాచెల్లెళ్ళ బంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను నిర్వహించుకోవడం వల్ల విద్యార్థుల మధ్య చక్కని సఖ్యత ఏర్పడుతుంది. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ మండల విద్యాధికారి రామకృష్ణ ,రుద్రంగి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి,ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పట్టుపురుగుల పెంపకంపై అవగాహన



**ముస్తాబాద్ ఆగస్టు 7 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముస్తాబాద్ పట్టణంలో మేరా రేషమ్ మేరా అభిమాన్, కార్యక్రమం కింద, మండలంలో పట్టు పురుగుల పెంపకం షెడ్ క్రిమిసంహారక సాంకేతిక ప్రదర్శన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో నాణ్యమైన కాయల ఉత్పత్తి కోసం వ్యాధులను నియంత్రించడంలో సరైన క్రిమిసంహారక మందుల వాడకంపై సిఎస్బి సిఎస్ఆర్టిఐ, మైసూర్ శాస్త్రవేత్త డాక్టర్ మల్లికార్జున జి, శాస్త్రవేత్త-డి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కెఆర్.లత, డిహెచ్ఎస్ఓ, సిర్సిల్ల, ఇంద్రసేన రెడ్డి, ఎడిఎస్, సిద్దిపేట, డాక్టర్ జి.రాఘవేందర్, ఆర్ఎస్ఆర్ఎస్, ములుగు , శ్రీ పి.జగన్ రావు, సిరిసిల్ల ఎఎస్ఓ , 44 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రుద్రంగి అంగన్వాడీ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు



**రుద్రంగి ఆగస్టు 7 (జనంసాక్షి):** రుద్రంగి మండల కేంద్రంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రుద్రంగి ఫిఫ్త్ సెంటర్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గూర్చి మాట్లాడుతూ... తల్లిపాల వలన పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, శిష్యులకు అందు పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి. అదేవిధంగా శిశువులకు మానసిక అభివృద్ధి శారీరక అభివృద్ధి జరుగుతుంది. అదేవిధంగా తల్లులకు కూడా తల్లిపాలు ఇవ్వడం వలన బ్రెస్ట్ క్యాన్సర్ మరియు కాన్పుకు కాన్పుకు ఎడం ఉంటుంది.తల్లికి బిడ్డకు అనుబంధమనేది పెరుగుతుంది. తల్లిపాలు కాకుండా వేరే ఇతర పోత పాలు పట్టినట్లయితే బిడ్డ తరచుగా అనారోగ్యానికి గురవుతారు,ఆర్థికంగా నష్టం జరుగుతుంది, తల్లిపాలు సహజంగా వస్తాయి కాబట్టి ఖర్చుతో కూడుకున్నది కాదు అని తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో మేల నిషితకి అన్నప్రాసనం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్ కవిత, సుమిత, పిల్లల తల్లులు హాజరైనారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాయికల్‌లో ముందుగా రక్షాబంధన్ వేడుకలు




**రాయికల్ ఆగస్టు 7(జనంసాక్షి):** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం ముందుగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చిన్నారులు వివిధ రకాలైన వృత్తుల వేషధారణలో వచ్చి అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ జే వేణుగోపాల్ రావు మాట్లాడుతూ...రక్షాబంధన్ అంటే సోదరి సోదరుల అనుబంధమే కాకుండా ఆరోగ్యకరమైన సమాజం కోసం పాటుపడాలని విద్యార్థులకు సూచించారు. రక్షా బంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది సోదర ప్రేమ, రక్షణ మరియు బాధ్యతలను గుర్తుచేసే ఒక ముఖ్యమైన సందర్భం. ఈ పండుగను జరుపుకోవడం ద్వారా, మనం మన కుటుంబ సంబంధాలను బలోపేతం చేసుకోవాలి, అలాగే సమాజంలో సోదర భావాన్ని పెంపొందించుకోవాలి. మనదేశంలో ఇంత ప్రశాంతంగా ప్రతి ఒక్కరు జీవిస్తున్నారంటే దానికి నిరంతరం శ్రమించే కొన్ని వృత్తులు వారి త్యాగాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి దేశ రక్షణకై సమాజ సేవకై పాటుపడాలని వివరిస్తూ రక్షాబంధన్ సందర్భంగా ప్రతి విద్యార్థి తన ఇంటి వద్ద ఒక మొక్కను నాటాలని ప్రిన్సిపల్ వేణుగోపాల్ రావు విద్యార్థులకు సూచించారు తరగతి విద్యార్థులు అందరూ ఒకరికి ఒకరు రాకి కట్టుకొని నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, జే తిరుపతిరావు, ప్రిన్సిపల్ జె.వేణుగోపాల్ రావు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటను పరిశీలించిన అధికారి



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 07 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రం లోని శివారులో మొక్కజొన్న పంటలను గురువారం వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారి కిషన్ మాట్లాడుతూ.. మొక్కజొన్న పంటకు ఆర్మీ ఫాల్ వార్మ్, మోగి పురుగు ఆశించిందని తెలిపారు. మోగి పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ లేదా మోనో వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ గా నియమితులైన అబ్దుల్ రఫీక్, దాసరి గట్టయ్యలు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్ ని గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు అంబీర్ శ్రీనివాస్, సయ్యద్ ఇక్బాల్, మల్యాల తిరుపతి ,అనవేణి లక్ష్మీరాజం, మల్యాల మహేష్ , నాగునూరి నర్సయ్య, బోనాల సత్యం, వెంగళి రాజయ్య, చాట్ల గట్టయ్య పాల్గొన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ కమిటీల ఎన్నిక



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 07 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. పెద్ద కొడప్గల్ గ్రామ అధ్యక్షులుగా కుమార్ సింగ్, ఉపాధ్యక్షులుగా అఫ్రోజ్, కార్యదర్శిగా మహే ందర్, టీకారాం తండా అధ్యక్షులుగా గోపాల్ సింగ్, ఉపాధ్యక్షులుగా నా రాయన్ , కార్యదర్శిగా గురుదాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (జనంసాక్షి):** కామారెడ్డి పట్టణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని రాజా నగర్ కాలనీలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా బెస్ మెట్ వరకు నిర్మాణం పూర్తయినదానికి బిల్లులు మంజూరు అయ్యాయా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారును అడిగి ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఉచితంగా ఇసుక, మొరం అందజేస్తదని రవాణా ఖర్చులు పెట్టుకొని వాటిని తీసుకుని వచ్చి నాణ్యతగా ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. నిర్మాణం పూర్తయిన ఇంటి వివిధ స్టేజీలను బట్టి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక, మొరం, ఇతర నిర్మాణ సాగుమాగ్రికి ఎలాంటి సమస్య తలెత్తకుండా రెగ్యులర్గా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి లను ఆదేశించారు.మార్కౌట్ చేసి నిర్మాణం ప్రారంభమైన అన్ని ఇందిరమ్మ ఇంట్లో వేగంగా నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదల



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 07 (జనంసాక్షి) :** శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుంచి వానాకాలం పంటలకు గురువారం ప్రాజెక్టు వద్ద తెలంగాణ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి లక్ష్మి కాలువ ద్వార 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎస్ఆర్ ఎస్ పి హెడ్ రెగ్యులేటర్ నుంచి మిడ్ మానేరు కు ప్రాజెక్టు అధికారులు నీటిని కూడా విడుదల చేశారు. లిఫ్ట్ ల నుంచి నీటి విడుధలతో నిజామాబాద్ జిల్లాలో సాగుకు నీటి విడుధల ప్రారంభించారు. తొలిసారి ప్రాజెక్టు నుంచి నీటిని విధుధల చేయడంతో రైతులు, ప్రజలకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

## ఖాజాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు



**బోధన్, ఆగస్టు 7 (జనంసాక్షి) :** సాలూర మండలం ఖాజాపూర్ గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను సూపర్వైజర్ నందిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నందిని మాట్లాడుతూ, తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లులకు వివరించడం జరుగుతుందన్నారు. పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు తాగించడంతో పాటు ఆరు నెలల వరకు తల్లిపాలనే అందించాలని ఆమె స్పష్టం చేశారు. అనంతరం గర్భవతులకు సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుమన్ బాయి, తల్లులు పాల్గొన్నారు.

## ఓపెన్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 07 (జనంసాక్షి):** 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఓపెన్ పదవ తరగతి, ఓపెన్ ఇంటర్ లలో ప్రవేశాలకు షెడ్యూల్డ్ ప్రారంభం అయిందని పెద్ద కొడప్గల్ ఓపెన్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ బీ. కిషన్ గురువారం తెలిపారు. ఏదైనా సమస్యతో బడి మధ్యలో మానేసిన, 14 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఓపెన్ 10వ తరగతికి, పదవ తరగతి పాసైన వారు ఓపెన్ ఇంటర్ విద్యను అభ్యసించడానికి ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఈనెల 18వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాలకు వచ్చిలేదా పాఠశాల సమయాలలో 9705771871, 9493859898 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## స్వర్ణకార సంఘ అధికార ప్రతినిధికి ఘన సన్మానం



**కథలాపూర్,ఆగస్టు7(జనంసాక్షి) :** స్వర్ణకార సంఘ అధికార ప్రతినిధి, గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గురువారం రోజున కోరుట్లలో కనపర్తి సత్యనారాయణ ని కథలాపూర్ మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు సత్యనారాయణనీ ఘనంగా సన్మానించడం జరిగింది.

## పెంటాకుర్దు గ్రామంలో 105 సంవత్సరాల వృద్ధురాలు మృతి



**బోధన్, ఆగస్టు 7 (జనంసాక్షి) :** బోధన్ మండలం పెంటాకుర్దు గ్రామంలో 105 సంవత్సరాల వృద్ధురాలు దొబ్బ మరుబాయి గురువారం మృతి చెందింది. గత 75 సంవత్సరాల నుండి గ్రామంలోని గర్భిణీ మహిళలకు నార్మల్ డెలివరీ చేసి ప్రాణాలు కాపాడారు. ఇప్పటివ రకుఏ ఒక్క మహిళకు ఎలాంటి అపాయం కలగలేదు. మంచి హస్త వాసిగా పేరు సంపాదించిన దొబ్బ మరుబాయి మరణాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. కాగా దుబ్బ మరుబాయి మరణం తీరని లోటు అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి పటేల్ స్పష్టం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**మెట్ పల్లి, ఆగస్టు 07,(జనంసాక్షి):** కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డా కల్వకుంట్ల సంజయ్ మెట్ పల్లి క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ,ఇబ్రహీంపట్నం మండలం, మల్లాపూర్ మండలాలకు చెందిన 13,34500/- పదమూడు లక్షల ముప్పై నాలుగు వేళ ఐదు వందల రూపాయల విలువగల 58 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం , నయనం ప్రధానం



**కరీంనగర్, ఆగస్టు 07 (జనంసాక్షి) :** అంధత్వము నిర్మూలించే బృహ త్తర కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల, రామకృష్ణాపూర్, నస్పూర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు ఆర్థికంగా వెనుకబడిన వారికోసం ఉచిత క్యాంపు ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ ఆధ్వర్య ంలో గురువారం నిర్వహించారు. వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ మాట్లాడుతూ...కంటి చూపు లోపించి బాధపడుతున్న 47 మంది బీద వారికి ఆధునిక పరికరాలు, అనుభవం ఉన్న డాక్టర్ల తో లయన్స్ రేకుర్తి కంటి దావఖానాలో ఉచిత క్యాటరక్ట్ సర్జరీ చేపించి, ఉచిత రవా ణా, మందుల, అద్దాలు, భోజన సదుపాయాలు సమకూర్చి వారిని తిరిగి ఊరికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నిషన్ ప్రభాకర్, మేనేజర్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీపీసీసీ ఆధ్వర్యంలో యువ న్యాయవాదులకు ఆన్ లైన్ శిక్షణ



సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మార్గదర్శకత్వంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ కమలాకర్ ఆధ్వరంలో ఏర్పాటు చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్ష కు హాజరుకానున్న యువ న్యాయవాదులకు ఉచిత ఆన్ లైన్ శిక్షణకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను గురువారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ యం.వరలక్ష్మి న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్ష హాజరు కానున్న యువ న్యాయ వాదులకు టీపీసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రెండు నెలలు ఉచిత ఆన్ లైన్ శిక్షణ అందిస్తోందని, ఈ సదవకాశాన్ని %శ్రీ% యువ న్యాయ వాదులు వినియోగించు కోవాలని కోరారు. ఆసక్తి గల న్యాయవాదులు ప్రోగ్రాం కోఆర్డినేటర్ అభిలాష్ ఆశ్రిత్ మొబైల్ నెంబర్ 9133035555 కు తెలంగాణ బార్ కౌన్సిల్ గుర్తింపు కార్డుతో పంపించి ఆగస్టు 10 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు మేకల. తిరుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ భూమయ్య, వైస్ ప్రెసిడెంట్ అవునూరి సత్యనారాయణ,కమిటీ సభ్యులు, రుద్రారపు నర్సయ్య, జోగుల రమేష్, పెగడ శ్యామసుందర్, ఆవుల శివకృష్ణ, రవికిరణ్, కరుణాకర్, స్నేహతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో దేశభక్తిని, సోదర భావాన్ని పెంపొందించడం కోసమే రాఖీ



సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) : చిన్నతనము, విద్యార్థి దశ నుండే దేశం పట్ల భక్తిని కుటుంబ సభ్యుల పట్ల ప్రేమను పెంపొందించడం కోసం ప్రతి సంవత్సరం సుల్తానాబాద్ లోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్టు యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు.గత 28 సంవత్సరాలుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని , నేడు పట్టణంలోని స్వప్న కాలనీ లో గల ఇండియన్ పబ్లిక్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, నేను విద్యార్థి దశలో ఉన్నప్పుడు ప్రారంభించిన రాఖీ పౌర్ణమి వేడుకలు, ప్రతి సంవత్సరం నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని, రాఖీ కట్టినప్పుడు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి ధర్మానికి రక్ష, అని ఒకరినొకరు పలుకుతూ చేసే సంభాషణ వల్ల దేశం పట్ల భక్తిని పెరుగుతుందని, కుటుంబ సభ్యుల పట్ల ప్రేమ అనురాగం పెంపొందడం జరుగుతుందని, దానికి తోడు విద్య నేర్పుతున్న గురువుల పట్ల గౌరవ మర్యాదలు ఉంటాయని అన్నారు. అప్పుడు ప్రారంభించిన ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు సుల్తానాబాద్ లో ప్రతి సంవత్సరం నిర్విరామంగా కొనసాగుతూ వస్తున్నాయని కుల మతాలకు అతీతంగా ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకుంటారని అన్నారు. రాఖి కట్టడం అనేది ప్రతి ఒక్కరు దీని యొక్క చరిత్ర తెలుసుకోవాలనీ, ఒక అక్క ఒక తమ్మునితో ఒక చెల్లి ఒక అన్నకు కట్టడమే కాదు ఎవరు ఎవరికైనా రాఖీలు కట్టి,తను నీతో ఎప్పుడూ సోదర భావంతో ఉంటామని, నీకు ఎలాంటి ఆపద వచ్చినా నీ వెంబడి నడుస్తామని చెప్పడం కోసం రక్షక బంధం కార్యక్రమం కొనసాగుతుందని దీనికి ఇన్ని సంవత్సరాల నుండి సహకరిస్తూ వస్తున్న ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు , ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు. మాటేటి కృష్ణప్రియ. సంజీవ్.. పిటి. లు. శివ. బి సత్యనారాయణ. వినయ్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి సీబీఎస్ఈ పాఠశాలలో బస్సులను నడిపించాలి

### సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్




యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 07 (జనంసాక్షి) : సింగరేణి సీబీఎస్ఈ స్కూల్లో, బిల్లులు చెల్లించక ఉన్న బస్సులను నిలిపివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ అన్నారు. సెక్టార్-3లో ఉన్నటువంటి సింగరేణి (సిబిఎస్ఈ) స్కూలులో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు గురువారం సిఐటియు బ్రాంచ్ కమిటీ పర్యవేక్షించడం జరిగింది, స్కూల్లో 960 మంది విద్యార్థులు ఉండగా సుమారుగా 400 మంది పిల్లలు బస్సు సౌకర్యం వినియోగించుకోవలసి ఉండగా, పోతన కాలనీ అల్లూరు మీదుగా ఒక ట్రిప్పు, కమాన్పూర్ మీదుగా ఒక ట్రిప్పు, 8వ కాలనీ లోకల్లో ఒక ట్రిప్పు ఒకే బస్సు మూడు ట్రిప్పులు తిరగాల్సి వస్తుందన్నారు. ఒక్క ట్రిప్పులో దాదాపుగా 130 మందికి పైగా విద్యార్థులు వస్తున్నారు, ఇట్టి బస్సుకు పది నెలల నుండి బిల్లులు చెల్లించకపోవడం వల్ల కాంట్రాక్టర్ బస్సు నిలిపివేశాడని తెలిపారు. తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు వాళ్ళ డ్యూటీ సమయాన్ని, పనులను, ఇంట్లో చంటి పిల్లలను వదిలేసి స్కూల్లో పిల్లలని దింపాల్సిన పరిస్థితి ఎదుర వుతుందని, మే నెల 21వ తేదీన మూడు బస్సులకు టెండర్లు పిలవగా అట్టి టెండర్ల ప్రక్రియ ఆలస్యం అవ్వడంతో స్కూలు రాకపోకల విషయంలో విద్యార్థులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుంర్కోవాల్సి వస్తుందని, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కొత్తగా అపాయింట్ చేసుకున్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బందికి అపా యింట్మెంట్ లెటర్లు ఇవ్వకుండా ఉండడంవల్ల టీచింగ్ సిబ్బంది గైహా జరవుతున్నారని, పిల్లలు ఎక్కువ మంది ఉన్నందున మూత్రశాలల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని, డైనింగ్ హాల్ కొరకు నిధులు విడుదల చేసిన అట్టి పనులు పెండింగ్లో ఉన్నాయని, స్కూల్లో ఆరు రూములు అవసరం ఉన్నాయని, ఇట్టి విషయం పట్టిం చుకోకపోవడం వల్ల ఉపాధ్యాయులకు స్టాఫ్ రూమ్ లేక స్టేజిపై ఉండవలసి వస్తుందని, తరచూ పేరెంట్స్ మీటింగులు జరిపించడంతో కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, సీబీఎస్ఈ స్కూల్ వచ్చిందని ఆనందించేలోపే చిన్న చిన్న సమస్యలు పెద్ద సమస్యలుగా తలెత్తడం వల్ల తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ఆందోళన పడుతున్నారన్నారు. ఇట్టి విషయంపై యాజమాన్యం త్వరగా స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బానోత్ వినయ్, ఉపాధ్యక్షులు సోమారపు వెంకన్న, వైస్ ప్రెసిడెంట్ బీస రాంప్రసాద్, సారంగం, భూమయ్య, తిరుపతి, శ్రావణ్, వినయ్ రాజ్, రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండల,వీరబాద్రియ విరాముష్టి సంఘము నూతన కార్యవర్గం ఎన్నిక



సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) : వీరబాద్రీయ,వీర ముష్టి, సుల్తానాబాద్ మండలఅధ్యక్షులు గా ఆగుల్ల రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మిట్టపల్లి యాదగిరి ప్రధాన కార్యదర్శి గా కడారిశ్రీను కోశాధికారి గా మల్యాల నరేష్ ఉపాధ్యక్షులు గా కడారి సంజీవ్ సహాయ కార్యదర్శి గా మిట్టపల్లి సతీష్ ఎన్నికయ్యారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన అవగాహన సదస్సు



ముస్తాబాద్ ఆగస్టు 7 (జనం సాక్షి): ముస్తాబద్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పొతుగల్ పరిధిలో మండల వైద్యాధికారి డాక్టర్. గీతాంజలి ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన అవగాహన సదస్సు (ఎన్ డి డి )ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఆగస్ట్ 11 నుండి తిరిగి మిగిలిన పిల్లలకి 18వ తేదీన , తప్పకుండా వేయించగలరని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరిని సంరక్షించండి అని తెలిపారు. మరియు పిల్లల గోర్లు శుభ్రంగాను, పరిశుభ్రమైన నీటిని త్రాగండి అని మరియు తినే ఆహార పదార్థాలపై మూతలు పెట్టండి, పండ్లు మరియు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగండి అని సూచించారు. ఈ సదస్సులో టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొనడం జరిగింది

# బచపన్ పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు



యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 07 (జనంసాక్షి) : పట్టణములోని బచపన్ పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహి ంచారు. హెచ్ఎం సుధారాణి ఆధ్వర్యం లో జరుగగా చిన్నారులకు రాఖీలు కట్టించి రాఖీ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. మన స్వదేశీ సాంప్రదాయాల్లో రాఖీ పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇది బంధుత్వ బంధాలను మరింత బలంగా మార్చే పర్వదినంగా నిలుసుందన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి చిన్నారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నసీమా బేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతాశ్రీ, హరిక, అనుషా, మాధవి, సంధ్యా, పీఈటీ అశోక్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ రాం రాజశేఖర్ తండ్రి రాం రాజయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా మంథని మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న లు పరామర్శించి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మాజీ యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, అక్కపాక సదయ్య, కొండా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటి సిబ్బంది వితరణ



యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 07 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ-2 ఏరియా సెక్యూరిటి విభాగంలో ప్రైవేట్ క్యాంపర్ డ్రైవర్గా సేవలందించి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇరుగురాళ్ళ రాజేందర్ కుటుంబానికి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ గార్డ్స్, డ్రైవర్స్ కలసి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. గురువారం సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ గార్డ్స్, డ్రైవర్స్ కలసి జమచేసిన మొత్తం 56వేల 4వందల రూపాయలను జూలపల్లి గ్రామములోని మృతుని కుటుంబ సభ్యులకు ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఆనంతరం వారి కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేసి ఎల్లప్పుడు సెక్యూరిటి సిబ్బంది అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో సెక్యూరిటి సిబ్బంది ప్రైవేట్ గార్డ్స్ మరియు డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) : తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష' నవజాత శిశువులకు అమృత ఆహారం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ లు అన్నారు.సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ల సహకారంతో గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కార్యకర్తలతో కలిసి సీమంతం కార్యక్రమంలో భాగంగా.. పసుపు, కుంకుమ, గాజులు, మిఠాయి, పండ్లతో పాటు చీరలను అందజేశారు. అనంతరం ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన జరిపించి, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వడంవలన బిడ్డకి, తల్లికి ఒక విడదీయరాని, అనిర్వచనీయమైన అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే లయన్స్ క్లబ్ సమాజానికి అవసరమైన అనేక వినూత్నమైన సేవా కార్యక్రమాలను చేపట్టి, సమాజ అభ్యున్నతికి కృషి చేస్తుందని కొనియాడుతూ..క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320జి జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, కోడూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, పద్మనాయక వెలుమ సంఘం అసోసియేట్ డైరెక్టర్ జూపల్లి మాధవరావు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, కారోబార్ సంపత్, విజయ్ కుమార్, అంగన్వాడి టీచర్ సునీత, ఆశా కార్యకర్త జమున, ఏఎన్ఎం భూలక్ష్మి, ప్రభుత్వ ఉపా ధ్యాయుడు రాజు లతోపాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ చేయూత



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బీరన్న నగర్ కు చెందిన 35 సంవత్సరాల వయస్సు గల కురిమిండ్ల రంజిత్ గుండె పోటు తో మరణించగా వారి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర ఖర్చుల నిమిత్తం 1400 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే అంబేద్కర్ నగర్కు చెందిన ఇరుగురాల రాజేందర్ కొద్దిరోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించగా అతని భార్య ఇరుగురాల తిరుమలకు 50 కిలోల బియ్యం అందజేసి మరణించిన కుటుం బాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, కల్లెపెల్లి నర్సింగరావు, సాగర్ల మహేష్, ఇరుగురాల వెంకటి, రేణికుంట్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాలూరలో ఉచిత వైద్య శిబిరం



బోధన్, ఆగస్టు 7 ( జనంసాక్షి ) : సాలూర మండల కేంద్రంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆదర్శ ఆధ్వర్యంలో ఉచిత దయాబెటిక్, బిపి శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ కురులేశ్వర్ సాయిలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ భవాని ఆదర్శ సెక్రెటరీ నల్లూరి లక్ష్మీకాంత్, ఆర్సీ లయన్ పావులూరి వెంకటేశ్వరరావు, కో లయన్ పళ్లెంపాటి శ్రీధర్, క్లబ్ సభ్యులు ఏలూరి శ్యాం ప్రసాద్, గురిజావుల రామారావు తదితరులు పాల్గొనగా అనంతరం డాక్టర్ ను ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపక సమావేశం



సదాశివనగర్ ,ఆగస్టు 7 (జనం సాక్షి )ప్రభుత్వ జూనియర్ కళా శాల సదాశివ నగర్ లో గౌరవ ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో తల్లిదం డ్రుల మరియు అధ్యాపక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల మార్కుల వివరాలు మరియు హాజరు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించడానికి అధ్యాప కులతో పాటు తల్లిదండ్రులు, అధ్యాపకుల సహకారం ఎంతో ముఖ్యమైనదని కావున విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు పంపించే విధంగా కృషి చేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. కళాశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం ఫిజిక్స్ వాలా ఆన్లైన్ డిజిటల్ తరగతులు మరియు ప్రయోగశాలలను నిర్వహిస్తున్న విధానాన్ని చూసి తల్లిదండ్రులు ఎంతో సంతోష పడ్డారు. అనంతరం కళాశాల ఆవరణలో తల్లిదండ్రులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు భూమయ్య, పెంటయ్య, దీప, తదితరులు, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు..

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులపై సమీక్ష నిర్వహించిన బోధన్ సబ్ కలెక్టర్



ఎడపల్లి, ఆగస్టు 7 ( జనంసాక్షి ) : రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖా స్తులపై గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో రెవెన్యూ అధికా రులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు సదస్సులో వచ్చిన దరఖాస్తుదారులకు నోటీసులు అందించిన వివరణ వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు వాటిని ఏ మేరకు పరిష్కరించారో పరిశీలించారు. ఎట్టి పరిస్థితిలో దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే కార్యాలయంకు వచ్చే వారి సమస్యలు సైతం పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దత్తాద్రి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించిన ఐపిఎస్ పాఠశాల విద్యార్థులు



సుల్తానాబాద్,ఆగస్టు 07(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాహనాల తయారీ, వాటి ఉపయోగాలను పరికరాలను అమర్చే విధానాలను ప్రత్యక్షంగా త్రీడీ పెయింటింగ్ విధానాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించడం వలన విద్యార్థులు వివిధ కెరీర్ ఎంపికలను అన్వేషించవచ్చనీ వారికి ఏది బాగా సరిపోతుందో తెలుసుకోవచ్చని,పరిశ్రమలో ఉపయోగించే కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం ద్వారా, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు అన్నారు. కొన్నిసార్లు, పరిశ్రమ సందర్శనల ద్వారా, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని. ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ విద్యార్థులకు సందర్శనలు వారి చదువు, కెరీర్ కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఈ సెంటర్ ను సందర్శించే వరకు ఐటిఐ లో ఇంత గొప్ప అవకాశం,టెక్నాలజీ ఉందని తెలుసుకున్నామ న్నా రు. ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన పాఠశాల ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ, కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపల్స్ ఏటీసీ సెంటర్ కోఆర్డినేటర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచికల్ పేట డబుల్ రోడ్డు నిర్మాణ పనులు షురూ



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ - పెంచికల్ పేట డబుల్ రోడ్డు నిర్మాణ పనులు గురువారం షురువయ్యాయి. ఇందులో భాగంగా జెసిబి సాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను, తుమ్మ చెట్లను తొలగిస్తున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీపాద విగ్రహం నుంచి పెంచికల్ పేట వరకు మూడు కిలోమీటర్ల వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్ బాబు సిఆర్ఆర్ నిధులనుంచి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయించిన విషయం తెలిసిందే. కాగా పంచాయతీరాజ్ ఏఈ అనుదీప్ పనులను పర్యవేక్షించగా.. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ఉన్నారు. ఎట్టకేలకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో మండలంలోని ప్రజలు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెర్ల కొమురయ్య.



సైదాపూర్ ఆగస్టు 7( జనం సాక్షి) మండలంలోని సోమరం గ్రామానికి చెందిన దాసరపు సదానందం అనే గీతా కార్మికుడు ఈనెల 15న వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా సదానందం మృతి తీరని లోటని గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెర్ల కొమురయ్య అన్నారు. గురువారం మృతిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదానందం కుటుంబానికి గౌడ సంఘం నాయకులు అండగా ఉంటామన్నారు. ఆయనతో పాటు గౌడ సంఘం సభ్యులు గోపగోని తిరుపతి,గోపగోని రాజు,వీరగొని సమ్మయ్య,మహేందర్,మొగిలి,రాజు,దొనికెన వేణుగోపాల్, పెరుమాండ్ల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.